यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

अच्छे लोग, अच्छा बैंक Good people to bank with

# సైబర్ మాయాజాలం


## .apk ఫైల్ యొక్క ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించండి




## మాతో మీ భద్రత


సైబర్ సురక్ష ఉత్కృష్టత కేంద్రం



రమేష్ యొక్క ఫోన్ లో యూనియన్ బ్యాంక్ పేరు మీద ఒక .apk రివార్డ్ ఫైలు వస్తుంది దాని మీద క్లిక్ చేయగానే రక్షక్ చూస్తాడు.
అరే అరే, నువ్వు ఏం చేస్తునావు? ఈ ఫైలు క్లిక్ చెయ్యవద్దు.
U रKshak
U SuरKsha
ఎందుకని? చూడు.. యూనియన్ బ్యాంకు నుండి రివార్డ్స్ కోసం ఎంత మంచి ఆఫర్స్ వచ్చాయో!!
అరే బాబు, జాగ్రత్తగా చూడు. ఇది నీ కష్టార్జితం మరియు నీ వ్యక్తిగత సమాచారంను దొంగతనం చేసే ఇదొక మాయాజాలం.
ఏంటి? ఏం మాట్లాడుతున్నావ్? కానీ, ఇది బ్యాంక్ నుంచే వచ్చింది కదా.
ఇదే మరి మోసం అంటే. యూనియన్ బ్యాంక్ ఎప్పుడూ కూడా apk /.ipa ఫైల్ లను ఏ రూపం లో కూడా పంపించదు.



ఒక్క నిమిషం, ఈ .apk / .ipa అంటే అర్థం ఏమిటి? మరియు ఇది బ్యాంక్ యొక్క పేరు మీద ఎలా వస్తుంది? నాకు ఏమీ అర్థం కావడం లేదు
ఏంటి నువ్వు మార్కెట్లో బ్యాంకు పేరు మీద జరుగుతున్న .apk/.ipa యొక్క మోసం గురించి వినలేదా?
U रKshak
లేదు, కానీ మీ ఇద్దరి మాటలు విన్న తర్వాత నాకనిపిస్తోంది బ్యాంకు పేరు మీద ఏదో మోసం జరుగుతోందని.
U SuRKsha
కరెక్ట్‌గా చెప్పావు. ఇప్పుడు వెలిగిందా నీ బుర్రలో లైటు.
U SuRKsha
ఈ మోసం అంతా కూడా ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారానే ప్రసారం అవుతుంది.


మంచిది.. ఆ.. ఇలాగే నాకు తెలిసిన ఒక అతనికి ఆదాయపు పన్ను విభాగం నుంచి ఒక రిఫండ్ వచ్చినట్లు సందేశం వచ్చింది.
అతనిని కూడా.apk లింక్ మీద క్లిక్ చేయమని చెప్పి ఉంటారు
ఓహ్...
U रKshak
కానీ సమయానికి ముందే ఆయనకు ఒక విషయం గుర్తొచ్చింది ఏమిటంటే ఆయనకి రిఫండ్ వచ్చే అవకాశం లేదు. కనుక ఇలాంటి మోసం అనే మాయాజాలం నుంచి తనను తాను కాపాడుకున్నాడు.
సురక్ష మరియు రక్షక్ తమ స్నేహితుడికి ఈ సైబర్ ప్రమాదం యొక్క కార్య నిర్వహణ పద్ధతి మరియు కాపాడుకోగలిగిన మార్గాలను గురించి వివరిస్తారు.
ఇది స్పూఫింగ్ యొక్క ఒక పద్ధతి- ఒక రకమయిన సైబర్ మోసం
U रKshak
అందుకని ఈ రోజుల్లో సైబర్ సురక్ష గురించి ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్ గా వుండడం చాలా అవసరం.
U रKshak



సరిగ్గా చెప్పావు మిత్రమా, నాకు ఈ విషయాలు గురించి పెద్దగా ఏమి తెలియదు. నీకు తెలిసి వుంటే నాకు చెప్పు, నేను దీని గురించి అంతా తెలుసుకోవాలని అనుకుంటున్నా.
ఈ .apk మోసం ఎలా పని చేస్తుంది? దీని నుంచి కాపాడుకోవడానికి ఏ పద్ధతులు వున్నాయి? ఒకవేళ మనకు మోసం జరిగితే ఎవరిని కలవాలి? ఇలా అన్ని వివరాలు నాకు చెప్పు.
U रKshak
ఇప్పుడు కదా నువ్వు సరియైన ప్రశ్న అడిగావు!!
సరే విను, మొబైల్ కంపెనీలు తమ వినియోగదార్లకు థర్డ్‌పార్టీ అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేసుకోవడానికి అనుమతిని ఇస్తాయి.
# सबको बताओ
#Safe with UBI
మోసగాళ్ళు ఈ యొక్క అవకాశం నుండి లాభ పడతారు.


మాలిషీయస్ కోడ్ వున్న ఒక ఆప్‌ను తయారు చేసి .apk ఫైల్ ను సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ద్వారా ప్రసారం చేస్తారు మరియు వినియోగదార్లుతో ఈ .apk ఫైల్ ను ఇన్‌స్టాల్ చేయిస్తారు.
నీకు తెలుసా.. స్పూఫింగ్ చేసిన వ్యక్తి యొక్క వివరాలు చాలా గోప్యంగా ఉంచబడాతాయి. అది ఎలా అంటే ఒక నమ్మకమయిన సైట్ నుండి వచ్చినట్టు అనిపిస్తాయి. దాని వల్ల మన వివరాలు దొంగతనం చేయవచ్చు మరియు మాల్‌వేర్‌ను చాలా సులువుగా వ్యాప్తి చేయవచ్చు.
U SuRKsha
ఇది చాలా భయానకం. కానీ ఈ మోసగాళ్ళు, బాధితుల యొక్క ఫోన్‌ను ఎలా నియంత్రించగలరు?
చెప్తాను, చెప్తాను... ఒక నకిలీ ఆప్ ఇన్‌స్టాల్ అయ్యాక ఇది ఫోన్ యొక్క నియంత్రణను అంతా హేకర్ కు ఇచ్చేస్తుంది.
ఓహ్!!
U SuRKsha


దీని ద్వారా వాళ్ళు ఆర్థిక లావాదేవీలు చెయ్యడానికి మరియు డబ్బులు దొంగిలించడానికి అవసరమయిన ఒటిపి మరియు పిన్ ను సంపాదించుకోగలుగుతారు.
ఇది కేవలం నకిలీ ఆప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడంవరకు మాత్రమే పరిమితం అవ్వదు.
వాళ్ళు ఇ - మెయిల్ , వాట్సప్ సందేశాలు, ఫోన్ కాల్, వీడియో కాల్ మరియు అంతే కాకుండా టెక్నాలజీ సహాయంతో డీప్ ఫేక్ చేసి జనాలను తన యొక్క మాయాజాలం లో నిర్బంధిస్తారు.
బాబోయ్.. తరువాత?
U SuRKsha
ఇంకేముంది.. నీ బ్యాంక్ డీటైల్స్ మొదలుకొని నీ యొక్క వ్యక్తిగత సమాచారం అంతా దొంగలించబడవచ్చు.
ఈ కారణం చేత చాలాసార్లు జనాలకు అధిక నష్టం కలుగుతుంది.
U RKshak


ఓహ్, ఇలాంటి నకిలీల నుండి ఎలా కాపాడుకోగలము? ఏదయినా ఉపాయం వుందా?
అవును, ఖచ్చితంగా వుంది. విను
# सबको बताओ
#Safe with UBI
U SuRKsha
U RKshak
అన్నిటీకన్నా ముఖ్యముగా ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి అది ఏమిటంటే యూనియన్ బ్యాంక్ ఎప్పుడూ కూడా ఎస్.ఎమ్.ఎస్., టెలిగ్రామ్, ఇ - మెయిల్, వాట్సప్‌లో .apk /.ipa ఫైల్‌ను పంపదు మరియు ఫోన్ కాల్ ద్వారా మీ వ్యక్తిగత వివరములు అడుగదు.
यूनियन बैंक Union Bank
ఎల్లప్పుడూ అధికార ఆప్ స్టోర్ (Google Play / Apple App store) నుండి మాత్రమే ఆప్స్ డౌన్లోడ్ చేసుకోవాలి.
అప్లికేషన్ నుండి వచ్చే అనుమతుల అభ్యర్ధనలను ఒక్కసారి తప్పక సమీక్ష చేయండి. అవసరమయిన అభ్యర్ధనలకు మాత్రమే అనుమతులను ఇవ్వండి.
ఏదయిన ఒక అప్లికేషన్ ను డౌన్లోడ్ చేసుకునే ముందు దాని రివ్యూలు మరియు దాని డెవలపర్ ఎవరు? దీని గురించి కూడా ఒకసారి పరీక్ష చేయండి.


బ్యాంకింగ్ లావాదేవీల కొరకు బహిరంగ ప్రదేశాలలో దొరికే ఉచిత వైఫై నెట్‌వర్క్ సేవలను వాడొద్దు.
మాల్
ఎవరయినా తెలియని వ్యక్తుల నుండి వచ్చిన లింక్ లను క్లిక్ చేయరాదు . .apk ఫైల్ ను డౌన్లోడ్ చేయకూడదు.
ఎప్పుడూ కఠినమయిన పాస్‌వర్డ్‌ను వాడండి. వీలైనంత మల్టీఫేక్టర్ ఆథెంటికేషన్ యొక్క సౌకర్యంను వాడండి.
U रKshak
ఫోన్ దొంగిలించబడినప్పుడు లేదా పోయినప్పుడు లేదా సామాన్య పరిస్థితుల్లో కూడా మీ మొబైల్ వేరే వాళ్ళ చేతుల్లో పడినప్పుడు దాని నుండి కాపాడుకోవడానికి స్క్రీన్ లాక్ ,పిన్, పాటర్న్, బయోమెట్రిక్ లాక్ లాంటి వివిధ సౌకర్యాలను మొదటి నుంచే సెట్ చేసుకోవాలి.
దొంగ.. దొంగ.. పట్టుకో.. పట్టుకో..
మీ వ్యక్తిగత వివరములు ఎప్పుడూ కూడా మెసేజింగ్ యాప్ ద్వారా పంపరాదు.
అధార్
పిన్
కార్డ్ వివరములు
సివివి


ఇప్పుడు నేను ఒక సురక్ష టిప్ ఇవ్వనా? ఎప్పుడూ కూడా మీ యొక్క పాస్‌వర్డ్ లేదా ఒటీపీ ఎవరితోనూ చెప్పరాదు. సరేనా?
U SuRKsha
U रKshak
నిస్సందేహంగా....కరెక్టుగా చెప్పావు.
ఇంకో మాట, మన లాప్‌టాప్ మరియు మొబైల్‌లో సరియయిన సాఫ్ట్‌వేర్, యాంటీవైరస్‌లను వాడాలి మరియు దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చెయ్యడం మరవొద్దు.
నాకు ఇంకో విషయం తెలుసుకోవాలని కుతూహలంగా వుంది. ఒక వేళ మనకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో ఏదైనా సందేహాస్పదమైన కమ్యూనికేషన్ వస్తే ఆ పరిస్థితిలో ఏమి చేయాలి?


బ్యాంక్ పేరు మీద వచ్చే ఎస్.ఎమ్.ఎస్., వాట్సాప్ లేదా వీడియోకాల్ ద్వారా వచ్చే మోసపూరితమయిన కమ్యూనికేషన్‌ను (https://sancharsaathi.gov.in/sfc) చక్షు పోర్టల్‌లో రిపోర్ట్ చేయాలి.
మరియు ధన నష్టం జరిగి వుంటే 1930-సైబర్ అపరాధ్ కు వెంటనే కాల్‌చేసి సూచనను ఇవ్వాలి.
మన యొక్క ఫిర్యాదు ను https://www.cybercrime.gov.in వద్ద రిజిస్టర్ చేసుకుని, సైబర్ పోలీస్ యొక్క సహాయాన్ని తీసుకోవాలి.
U रKshak
U SuरKsha
ఇటువంటి అనేకమయిన సైబర్ సురక్ష టిప్స్ తెలుసుకోవడం కొరకు యూనియన్ బ్యాంక్ యొక్క కార్పొరేట్ సైట్ www.unionbankofindia.co.in మెనూ - కస్టమర్ కార్నర్ వద్దకు వెళ్ళి బ్యాంక్ ద్వారా జారీ చేయబడ్డ సైబర్ సురక్ష అవగాహన మార్గదర్శకాలను తప్పక చూడగలరు.
అంటే అప్రమత్తంగా ఉండడమే సమాధానం. సమాచారం ఇచ్చినందుకు ధన్యవాదములు.




అలోక్ భార్గవ్ మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముఖ్య సూచన సురక్ష అధికారి కార్యాలయం ( సీ.ఐ.ఎస్.ఒ.), హైదరాబాద్ యొక్క సమన్వయంతో అధికార భాష కార్యాచరణ డివిజన్, మానవ వనరుల విభాగం, కేంద్రీయ కార్యాలయం, ముంబై ద్వారా ప్రచురింపబడింది.

తెలుగు అనువాదం - శ్రీమతి. పి. వివేకసుధ, సీనియర్ మేనేజర్ (అధికార భాష), జోనల్ కార్యాలయం, విజయవాడ

-చక్షు పోర్టల్ (https://sancharsaathi.gov.in/sfc/): కాల్/ వాట్సప్/ ఎస్.ఎం.ఎస్. ద్వారా పొందబడిన ఏదేని అనుమానించ దగ్గ మోసపూరితమయిన కమ్యూనికేషన్‌ను 30 రోజుల లోపు రిపోర్ట్ చెయ్యవలయును.

- 1930 కి కాల్: ఆర్థిక పరమయిన మోసం జరిగినస్థితిలో లేదా సైబర్ నేరం జరిగినస్థితిలో 1930 కి కాల్ చెయ్యవలయును లేదా మీ యొక్క ఫిర్యాదును www.cybercrime.gov.in వద్ద నమోదు చెయ్యవలయును.

-మోసపూరితమయిన మరియు వివాదాస్పద లావాదేవీ ల గురించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క హెల్ప్ లైన్ నం. 1800222243 (టోల్ ఫ్రీ ) ను సంప్రదించగలరు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
अच्छे लोग, अच्छा बैंक Good people to bank with